

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం 12 ఏప్రిల్ 2025 6 పేజీలు



### ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే

# జయంతి వేడుకలు

**- సాంఘిక బహిష్కరణలు విధించే వీడీసీలపై కఠిన చర్యలు : కలెక్టర్ స్పష్టీకరణ**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల (మిగతా 2లో)



### దారి దోపిడీలకు పాల్పడిన

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రహదారులపై వివిధ దారి దోపిడీలకు పాల్పడిన అంతరస్తు దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నేరాలకు ఉపయోగించిన మరణాయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ గత కొన్ని నెలలుగా కామారెడ్డి జిల్లా జాతీయ రహదారి-44 రోడ్డుపైన జరుగుతున్న దారి దోపిడిల విషయమై దేవునిపల్లి పోలీస్ స్టేషన్ సదాశివ నగర్ పోలీస్ స్టేషన్లలో కేసు లు నమోదు అయినవి.ఈ నేరాలలో నిందితులు రోడ్డుపైన ఆగి ఉన్న వాహనాల పై దాడి చేసి వాహ నాల అద్దాలు పగులగొట్టి వాహనదారులనపై పదునైన మారణాయుధాలతో దాడి చేసి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్‌లను దోచుకుని పారిపోతున్నారు. ఈ కేసుల విషయములో జిల్లా ఎస్పి ఉత్తర్వుల మేరకు ఏఎస్పి కామారెడ్డి కేసులను చేధించుటకై 4 స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసుకొని 4 స్పెషల్ టీమ్ లలోని అధికారులు వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఆధారాలతో దర్యాప్తును వేగవంతం చేసి నేరాలకు పాల్పడిన అంతరాష్ట్ర ముఠా ఏడుగురు సభ్యులను పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడుగురు సభ్యులు ఒక ముఠాగా ఏర్పడి హైవే రోడ్డుకి దగ్గరలోని ఖాళీ స్థలాలలో డేరాలు వేసుకుని వారి కుటుంబ సమేతంగ ఉంటున్నారని పగలు చిరు వ్యాపారాలు (మిగతా 2లో)




### అకాల వర్షం...

# నేల ఒరిగిన వరి పంట

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలో గురువారం రోజున సాయంత్రం సమయంలో ఉరుముల మెరుపులతో ఒక్కసారి అకాల వర్షం బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో భారీ ఎత్తున వర్షం కురవడంతో శివారులలోని వరి పంటలు నేలకు ఒరిగిపోయాయి. వరి పంటపై ఉన్నటువంటి దాన్యం మొత్తం కూడా రాలిపోయింది. కోత కోసినటువంటి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం కూడా తడిసి ముద్దయింది. అకాల వర్షం రావడంతో పంట (మిగతా 2లో)



### హనుమాన్ జయంతి, శోభాయాత్ర సందర్భంగా

# 1300 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు

**- పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్.**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలోని శనివారం నిర్వహించే హనుమాన్ జయంతి, శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. తెలియ జేశారు. ఇందుకోసం నిజామాబాద్ ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి , ములుగు , మహబూబాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది, బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వాహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. నిజా మాబాద్ డివిజన్ పరిధిలలో హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు దారి పోడువున " సి.సి కెమెరాలు , డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలేర్లతో పర్యవేక్షణ, పాత నేరస్థులపై నిఘా పటిష్ట పర్చడం జరిగిందిలి. అన్ని చోట్ల పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయ డం జరిగింది. ఇతరులకు ఇబ్బం దులు కలుగకుండా ప్రతీ ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు వహిం చాలని, శోభాయాత్ర సంద ర్భంగా అవసరమైన జాగ్రత్తలు వహించాలని , శోభాయాత్ర ప్రారంభం నుండి ప్రశాంతంగా సాగేందుకు యాత్ర నిర్వాహకులు, భక్తులు యాత్రలో పాల్గొనే ప్రజలు నిబంధనల ప్రకారం నడుచ ుకుంటు పోలీసులకు సహకరించాలని, శోభా యాత్రను అందరు శాంతి యుతంగానే జరుపు కోవడం అందరికి శ్రేయస్సు కరమని, ఎలాంటి రూమర్లును నమ్మవద్దని, ప్రతి ఒక్కరు స్నేహ భావంగా ఉండాలని తెలియజేశారు.

**- శోభయాత్ర సందర్భంగా దారి మళ్లింపు:**

శనివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ దిగవ తెలియజేసిన రోడ్డు మార్గంలో తమరి వాహనాలు వెళ్ళవలెను. ఈ దిగవ చూపబడిన ప్రకారం వాహనాల (మిగతా 2లో)

## హనుమాన్ జయంతి ర్యాలీ ఏర్పాట్లపై

# జిల్లా ఎస్పీ సమీక్ష



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 12న కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న ర్యాలీకి సంబంధించి ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్, స్వయంగా సమీక్షించారు. ర్యాలీ సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు అవసరమైన భద్రతా చర్యలను ఆయన సమీక్షించి, పలు సూచనలు చేశారు .జిల్లా ఎస్పీ వివిధ (మిగతా 2లో)

# డ్రైనేజీ సమస్యపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్**



నాగారం 9వ డివిజన్లో లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్బంగాఎమ్మెల్యే మున్సిపల్ కమిషన్ ,అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. నగరంలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని డ్రైనేజీ కాలువలు పూడికలు తీయకపోవడంతో చెత్త, నీరు నిల్వ ఉండటం చూసి మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డివిజన్ లో డ్రైనేజీ కాలువలు పూడికలు తీయాలని,నిత్యం డ్రైనేజీ పూడికలు తీసే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీ కొత్త కాలువలు , సీసీ బీటీ రోడ్లు అవసరం ఉన్న చోట నిర్మించాలని ముఖ్యం గా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కమిషనర్కి సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి కోరత లేకుండా చూసుకోవాలని అన్నారు అవసరం ఉన్న చోట వాటర్ ట్యాంక్ లు, బోర్స్ వేయాలని సూచించారు. ధన్ పాల్ లక్ష్మిభాయ్ ,విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా డివిజన్ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం తన సొంత నిధులతో వేపించిన మంచి నీటి బోర్స్ ను మున్సిపల్ అధికారులను స్వాధీనం చేస్తూ వాటికీ మీటర్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. డివిజన్ విస్తరిస్తున్న కారణంగా ఎలక్ట్రికల్ స్తంబాలు, వీది ద్విపాల కోరత ఏర్పడుతుందని దీనికి పరిష్కారంగా స్తంబాలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ సూచించారు. డివిజన్ వాసులకు ఆహ్లాదకరమైన పార్క్, ఓపెన్ జీమ్ తో కూడిన నిర్మాణం చేపట్టాలని సూచించడం జరిగింది. ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని డివిజన్లో సమస్యలను పరిశీలించడం జరుగుతుందని వాటిని త్వరలో పరిష్కరించేల అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్, AE భూమేష్, బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు,స్థానిక మాజీ కార్పొరేషన్ సాయి వర్ధన్, కిరణ్, సుందర్ రాథోడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య మోర్తాడ్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వడ్డే మహేష్ కుటుంబానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గోవింద్ రెడ్డి కాలనీకి చెందిన మృతుడు వడ్డే మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం సునీల్ కుమార్ దృష్టికి తీసుకుపోగా తక్షణ సహాయం కింద బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మృతుని కుటుంబం పేద కుటుంబం కావడం, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉన్న మహేష్ మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా, మానసికంగా దెబ్బతిన్నట్లయింది. బాధిత కుటుంబానికి కొంత మట్టుకు ఉపశమనం కలిగే విధంగా తన వంతు ఆర్థిక సహాయాన్ని సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు మహిపాల్, నవీద్ లతో పాటు రాజ్ పాల్, నాగభూషణం పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డి బిజెపి ఆధ్వర్యంలో బస్తీ చలో అభియాన్

**సూర్య ఎల్లారెడ్డి**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఎల్లారెడ్డి గాంధీ చౌక్ వద్ద బస్తీ చలో అభియాన్ కార్యక్రమంను ఎల్లారెడ్డి బిజెపి నాయకులు నిర్వహించారు అనంతరం ఎల్లారెడ్డి లోని ముదిరాజ్ వీధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని కలిసి మాట్లాడించినట్లు తెలిపారు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటు వంటి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారుఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, మండల అధ్యక్షులు నర్సింలు ,పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు మహేందర్, పట్టణ అధ్యక్షులు శంకర్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్,మండల ఉపాధ్యక్షులు , వెంకటరెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షులు సాయిలు, కిసాన్ సెల్ అధ్యక్షులు సంగారెడ్డి,సీనియర్ నాయకులు ప్యాలాల రాములు, సాయి రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి,గజానంద్,శివ, ఆంజనేయులు, రావుల కిష్టయ్య, జిల్లా బిజెపి మహిళా కార్యదర్శి మ్యాథరి సుజాత శ్రీనివాస్ ,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ..

### దుబాయిలో కొనసముందర్ వాసి మృతి

**సూర్య మోపాల్**



దుబాయ్ లో, జిబెల్ అలీ ఇండస్ట్రీల్ ఏరియాలో గల ఏమరేట్స్ బిల్డింగ్ సిస్టమ్ కంపెనీలో గత సుమారు 20 సంవత్సరాల నుండి లీడ్ మెన్గా పనిసెస్తున్న మురళి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. నిజామాబాద్ జిల్లా, కమ్మర్ పల్లి మండల్, కొనసముందర్, గ్రామానికి చెందిన కుమ్మరి మురళి, ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు గలరు. విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, శోక సముందరంలో మునికి పోయారు. ఏమైన ఎడారి బ్రతుకులు ఎండ మావులు.

### వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పాల్య రాములు కూతురి వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ వివాహ వేడుక గోర్గల్ గేటు సమీపంలో గల కళ్యాణ మండపంలో జరిగింది. వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చికోటి జయ ప్రదీప్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దానబోయిన రాజారాం, మాజీ సర్పంచ్ గడిల విట్టల్ రెడ్డి, హాఫీజ్ పటేల్, పరంధాములు, వడ్డేపల్లి విద్యా కమిటీ మాజీ చైర్మన్ షేక్ ముజీబ్, వార్డు మెంబర్ కిషన్, గోరే మియా, కొత్త కాపు మోహన్ రెడ్డి, డి రామానాయుడు, లతోపాటు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూలే జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సామాజిక శాస్త్రాల,ఎన్ఎస్ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో, జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల ,బహుజనుల అభివృద్ధికి విద్య ఒక్కటే ఏకైక మార్గమని తెలిపిన మహానుభావుడు పూలే అని పేర్కొన్నారు .ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడి పూలమాలతో నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వ ప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ సుధాకర్ , ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఎన్ రాములు, అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె గణేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి రాజగంభీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ బి శారద, అధ్యాపకులు కవిత,రాజశ్రీ విద్యార్థిని విద్యార్థులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

### బహుజనుల ఆత్మబంధువు మహాత్మ జ్యోతిరావు పూలే

**సూర్య ఇందూర్**




అనాగారినవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి బహుజనులకు ఆత్మబంధువు మహాత్మా జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జోతిబా పులే జయంతి కార్యక్రమాన్ని జిల్లా కోర్టు అవరణంలోని బార్ అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి న్యాయవాదులు వసంత్ రావు ఆర్ రాజలింగం ఏం గోవర్ధన్ పేదంరాజు కవితా రెడ్డి అంజలి లిల్లి కిరణ్ కుమార్ గౌడ్ విఘ్నేష్ వెంకటేష్ విశ్వాక్ సేవ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యోతిరావ్ పులే జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహానేత, సామాజిక సంక్షేమవాది జ్యోతిరావ్ పులే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గౌరవవందనాలు అర్పించిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ,"వారి స్ఫూర్తిదాయకమైన జీవితమే ఈనాటి సమాజానికి మార్గదర్శిగా నిలుస్తుంది" అంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని జ్యోతి రావ్ పులే సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు పలువురు పోలీసులు అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇస్సన్నపల్లిలో ఆరోగ్య సేవలు సంతృప్తికరం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇస్సన్నపల్లి ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని, ఆరోగ్యశాఖ డిపిఓ పద్మజ చెప్పారు. శుక్రవారం గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ఇస్తున్న టీకాల రిజిస్టర్లు పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు సరైన సమయంలో టీకాలు అందించే విధంగా తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

### కిసాన్ నగర్లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్లో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. టిఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, సభ్యులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, మాజీ ఎంపీటీసీ రామరాజు గౌడ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శరత్, అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే సంఘాల అధ్యక్షుడు చంద్రముని , నాయకులు షేక్ రహీముద్దీన్, ప్రసాద్ , రమాకాంత్, రవీందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**సూర్య మోపాల్**



నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డీటీవో ఉమామహేశ్వర్ రావు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ పెర్కొన్నారు. ఇటీవల పోలీసుల తనిఖీల్లో 8 మంది మైనర్లు డ్రవింగ్ చేస్తూ పట్టు పండగ వారికి శుక్రవారం ట్రాఫిక్ ఏసీపీ ఆఫీస్ లో కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడిపితే వారితో పాటు ఇతరులకు కూడ నష్టం జరుగుతుందని అన్నారు అనంతరం మైనర్లకు వహనాలు ఇచ్చిన యజమానులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పీఎహ్ ఎస్ఎచ్ వో, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రచ్చ మురళి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. భారతదేశంలో అక్షర్జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు సుశీల్ కుమార్,శశాంక్ ,సునీల్, మనోజ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతల శంకర ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కామారెడ్డి మున్సిపల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం నాడు జ్యోతిబాపూలే జయంతి ని ఘనంగా నిర్వహించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ శుక్రవారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జ్యోతిబాపూలే 199వ జయంతిని ఘనంగా కామరెడ్డి మున్సిపల్



ఆవరణంలో అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన జరిపింది ఇందులో బీసీ సంఘం ప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకులు ప్రజలు విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాత్మ జ్యోతిబాయ్ పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య కార్యక్రమాలు కళాకారుల జానపదాలు పలువురు వక్తల వ్యాఖ్యానాలు యువకులను ఎంతో ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆర్డిఓ మేడం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాముని సుదర్శన్ నేత ,జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ ,జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కూచిపెంటయ్య , టౌన్ ఉపాధ్యక్షుడు మహేందర్, ఎస్ ఎస్ నగర్ ఇన్చార్జ్ మామిడి రాజేష్, పుల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్‌కు స్థలం కేటాయించాలని తహసిల్దార్ వినతి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట మండల కేంద్రంలో చేపల మార్కెట్ కోసం స్థలం కేటాయించాలని శుక్రవారం జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షులు గాదం సత్యనారాయణ ఆధ్వర్యంలో తహసిల్దార్ సురేష్ కు వినతి పత్రం అందజేశారు. మత్స్యకారులు చేపల మార్కెట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా ఇంటింటికి వెళ్లి చేపలను విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. శాశ్వతంగా చేపల మార్కెట్ కోసం స్థలం కేటాయించినట్టయితే మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి స్థలాన్ని కేటాయించడానికి సర్వే నిర్వహించి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చింతల సాయిలు,పందిరి రవి,పందిరి అశోక్,గాదం బాలయ్య, గాదం ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

## ముదిరాజులు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య- భిక్కనూరు**



ముదిరాజ్ కులస్తులు రాష్ట్రంలో ఎంతో వెనుకబడి ఉన్నారని, ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు గంగల స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పట్టణానికి చెందిన జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు గజ్జల బిక్షపతి, జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నంద రమేష్, ఐఐటి పాట్నాలో విద్యనభ్యసించి ఇటీవల శాంసంగ్ కంపెనీలో ఉద్యోగం సాధించిన గజ్జల శ్రీలేఖని,జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవుని సూర్యప్రసాద్, జీడిమెట్లలో సిఐగా పనిచేస్తున్న గడ్డం మల్లేశం లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఉప్పరి రాములు, దేవుని సాయిలు,పున్న లక్ష్మీనారాయణ, ఉప్పరి బాల శ్రీకాంత్,ఉప్పరి వేణు కుమార్, నీల శ్రీనివాస్, నీల స్వామి, గంగళ నర్సింలు, తునికి శంకర్,బాసం స్వామి, ఉప్పరి యాదగిరి, ఉప్పరి శ్రీనివాస్,గంగాల రమేష్, బండి ఎల్లయ్య, గడ్డం యాదగిరి ఉన్నారు

## ఏర్గట్ల విద్యార్థికి జాతీయ స్థాయి కథల పోటీలలో బహుమతి

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థికి మాచిరాజు బాలసాహిత్య పీఠం హైదరాబాద్ వారు ఫిబ్రవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి బడి పిల్లల కథల పోటీలలో ఏర్గట్ల విద్యార్థి రూపక రాసిన చెట్లను కాపాడుకుందాం అనే కథకు బహుమతి లభించింది అని పాఠశాల తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. మాచిరాజు బాలసాహిత్య పీఠం వారు గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకతను బయటకు తీయడానికి జాతీయస్థాయిలో కథల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగానే ఈ పోటీలు నిర్వహించగా సుమారు రెండు రాష్ట్రాల నుండి 542 కథలు రాగా దాంట్లో నుండి 30 ఉత్తమ కథలో బహుమతులు ప్రకటించారని అందులో మన విద్యార్థి రూపక్ రాసిన కథకు బహుమతి లభించినదని త్వరలోనే హైదరాబాదులో జరిగే బహుమతి కార్యక్రమంలో నవదు బహుమతి తో పాటు జ్ఞాపిక,ప్రశంక్ష పత్రం అందజేస్తారని తెలిపారు. జాతీయ స్థాయిలో బహుమతి సంపాదించిన రూపక్ ను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణ చారి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య

**సూర్య నాగిరెడ్డిపేట్**



పంట పొలం ఎండిపోవడంతో బోరు బావులు తవ్వించిన అప్పులతో పాటు, పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎక్కువై జీవితం పై విరక్తి చెంది వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన నాగిరెడ్డి పేట మండలంలోని మాల్ తుమ్మెద గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది : స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన మోరే రాజు (43) అనే రైతుకు మాల్ తుమ్మెద గ్రామ శివారులో ఒక ఎకరం పంట పొలం ఉంది. ఈ పంట పొలంలో గత జనవరి నెలలో రెండు బోర్లు త్రవించగా, ఒక బోర్ బావిలో మాత్రమే నీరు వచ్చాయని దీంతో వరి పంట సాగు చేయగా పంట పొలానికి నీరు సరిపోవడం ఎండిపోయింది. దీంతో బోర్లు వేయడానికి పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎక్కువై అప్పులు ఎలా తీర్చాలి అన్న బెంగతో జీవితంపై విరక్తి చెంది తన పంట పొలంలో గల చెట్టుకు గురువారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య మంగమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య మోర మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## పూలే జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**సూర్య ఇందూర్**



పూలే జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ వంద ఫీట్ల రోడ్డులోగల పూలే వనంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, జాతీయ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. రేవంత్, టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల రాజు, పాక సురేష్, చతుర్వేదం, సంఘ నాయకులు మహాత్మ జ్యోతిబా పూలేకు పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తామని నినాదాలు చేశారు. హైదరాబాద్ లో పూలే విగ్రహ ప్రతిష్టాపనకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని కొనియాడారు. పూలే జయంతిని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ అద్దె భవనంలో కొనసాగుతున్నందున, వెంటనే అధునాతన వసతులతో స్వంత భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**సూర్య మోర్తాడ్**



కులం, మతం, పేరిట తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించడంతో పాటు వారి హక్కుల కోసం పోరాడి సాధికారిత కల్పనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా కుల వివక్షతకు వ్యతిరేకంగా, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతేనె సమాజం బాగుపడుతుందని, చెప్పిన గొప్ప మేధావి అని తెలిపారు. రాబోయే రోజుల్లో జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తూ బీసీ సంఘాలు ఐక్యతగా ముందుకు సాగుతూ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాపాయి పవన్, భోగ ఆనంద్, గోపిడి సత్యనారాయణ, దడివె నవీన్, వాంకారి శ్రీనివాస్, చిన్నారెడ్డి, యూసుఫ్, తక్కూరి రంజిత్, పుప్పాల రాజేశ్వర్, ఓల్లెం దేవదాస్, కే. చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డ్స్ అందిస్తాం

**- పౌర సరఫరాల మంత్రి.**

**సూర్య -మోపాల్**

కొత్త రేషన్ కార్డు కోసం రాష్ట్రంలో ఎంతో మంది నిరీక్షస్తున్నారు. వీరి అందరికి త్వరలో కొత్త రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. దారిద్య రేఖకు దిగువన ఉండే కుటుంబాలకు మూడు రంగుల కార్డులు అందిస్తామన్నారు. దారిద్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు ఇస్తామని ఆయన వివరించారు. అయితే ప్రస్తుతం కొత్త కార్డులు ఇవ్వకున్నా పాత కార్డుల్లో పలువురు పేర్లు యాడ్ అయ్యాయి. ఏప్రిల్ కోటకు సంబంధించి కొత్తగా రేషన్ కార్డుల్లో యాడ్ అయినా వారికి కూడ బియ్యం ఇచ్చారు. కార్డుల ముద్రణ కోసం టెండర్లు పిలిచామని, త్వరలో కొత్త కార్డులు ఇస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్న బియ్యం ఇస్తున్నట్లు ఆయన పెర్చొన్నరు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ట మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య ఐకెపి మహిళా భవనం వద్ద తాసిల్దార్ విష్ణువర్ధన్, మండల వ్యవసాయ అధికారి వైష్ణవతో కలిసి శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళ సంఘల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహిళల కొరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రత్యేకంగా అనేక పథకాలు ప్రారంభిస్తున్నారని వారికి మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను మహిళలకు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే రైతులు యొక్క వడ్లు సకాలంలో కొనుగోలు చేసి డబ్బులు తొందరగా రైతు ఖాతాలో జమ అయ్యేటట్లు చూడాలని ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. అలాగే మండలంలోని గుమ్మిర్యాల్, నాగేంద్రనగర్, దోమచంద్ర గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏఎంసి డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏ పీ ఎం శ్యాం,సీసీ నవీన్, ఏ ఈ ఓ సాయి సచిన్, అకౌంటెంట్ సుప్రియ, గ్రామ సంఘ అధ్యక్షురాలు సవిత,పుష్ప,నాగరాణి, స్రవంతి, గ్రామ కార్యదర్శి జాకీర్, రామకృష్ణ, గణేష్, డాక్రా మహిళలు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే వేగవంతం చేయాలి

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య, లింగంపేట్**



రేషన్ కార్డుల సర్వే వేగవంతం చేయాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. శుక్రవారం లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఉపాధి, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులు ముందుకు వచ్చినట్లయితే వారికి అవగాహన కల్పించి పనులు వేగవంతంగా చేపట్టే విధంగా చూడాలని మార్కింగ్ వేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలో జరుగుతున్న ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నందున ఫాం పండ్స్ నిర్మాణం కొరకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నిర్మాణం చేపట్టుకున్నట్లయితే భూగర్భజాలాలు పెరుగుతాయన్నారు. రాజీవ్ యువకిరణాల దరఖాస్తులు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ మలహరి, ఏపీవో నరేందర్,గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణా దారిని మూసి వేయించిన సబ్ కలెక్టర్

**సూర్య -బాన్సువాడ**



బీర్కూర్ మంజీరా బ్రిడ్జి కింద కొందరు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయాన్ని గుర్తించి శుక్రవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి దారిని మూసి వేయించారు. సబ్ కలెక్టర్ దొంగ్లి నుంచి బిర్కూర్ వెళుండగా మంజీరా బ్రిడ్జి క్రింద నదిలో కుర్ల శివారులో రెండు ట్రాక్టర్ లలో అక్రమంగా ఇసుక నింపే ప్రయత్నం చేస్తుండగా వారిని పట్టుకునే ప్రయత్నంలో పారిపోయారు. దొంగ్లీ, బీర్కూర్ మండలాల తహసీల్దార్ లు, పోలీసు, రెవిన్యూ సిబ్బంది సబ్ కలెక్టర్ సమక్షంలో శుక్రవారం జేసీబీ ద్వారా అక్రమ ఇసుక రవాణా చేసే దారిని తొలిగించారు. ఈ దారిని మళ్ళీ ఏర్పాటు చేసినా, ఇసుక అక్రమ రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ హెచ్చరించారు.

# జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయం బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి

## - అదనపు కలెక్టర్ వి విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మహాత్మ జ్యోతి భాయ్ పూలే 199 జయంతి ఉత్సవము స్థానిక మున్సిపల్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట అడిషనల్ కలెక్టరు శ్( రెవిన్యూ ) విక్టర్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారిని వీణ , వివిధ సంఘాల నాయకులు జ్యోతి భాయ్ పూలే మరియు సావిత్రి భాయ్ పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జ్యోతి భాయ్ పూలే చిత్ర పటానికి పూల మాల వేసి , జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభించబడినది . సమావేశంలో వివిధ సంఘాల నాయకులు జ్యోతి భాయ్ పూలే జీవిత చరిత్ర ను వారి సందేశాలను తెలియ చేయడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ , మహాత్మ జ్యోతి భాయ్ పూలే



బడుగు బలహీన వర్గాలను చైతన్యం పరిచి, స్త్రీ విద్య కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త అని కోని యాడారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మహాత్మ జ్యోతి భాయ్ పూలే కి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ. జ్యోతి భాయ్ పూలే సత్య శోదక్ సమాజాన్ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలను చైతన్యం చేయడం జరిగినది చెప్పారు. అలాగే "గులాం గిరి",అనే రచనలతో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలియ చేసారు. మహాత్మ జ్యోతి భాయ్ పూలే సావిత్రి భాయ్ పూలే స్త్రీ విద్య కి ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేశారని.మరియు వితంతువులకు ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేసిన సామాజిక వేత్త మరియు సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) విక్టర్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారిని వీణ , వివిధ సంఘాల నాయకులు క్యాతం సిద్దిరాములు కొత్తపల్లి మల్లయ్య శివరాములు , ఆకుల బాబు , నీల నాగరాజు , బత్తిని నాగభూషణం గడ్డం సంపత్ చింతల శంకర్ , మహేశ్ గౌడ్ రాజయ్య, దయానంద్ TNGO అధ్యక్షులు నరాల వెంకట రెడ్డి , రాజారాం చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామపంచాయతీ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాటా డుతూ, మహానుభావుల జీవితం మనకు మార్గదర్శకంగా ఉండాలని, వారి ఆశయాలను అనుసరించి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. పూలే వంటి మహనీయుల పోరాటాల వల్లే నేడు సమానత్వం, విద్య, హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## రజితోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున తరలి రావాలి

**సూర్య- బిక్కనూర్**



టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27వ తేదీన హనుమకొండలో నిర్వహించే రజితోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాష్ట్ర సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరూ తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని సాధించి చరిత్రలో నిలిచిందని, 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, రామేశ్వర్ పల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దాయారి సాయిరెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ ఎంపీటీసీలు కోడూరి సాయ గౌడ్, గోల్కొండ రాములు, పార్టీ నాయకులు వంగేటి నర్సారెడ్డి, తక్కల్ల మధు, డప్పు రవి పార్టీ నాయకులు ఉన్నారు

## సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.ఉచిత సన్న బియ్యం పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసు దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీ తో 80% శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొంటూ. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, అలాగే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం పథకం అని తెలిపారు, సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుందని ప్రజలంతా సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## తడి,పొడి చెత్తపై అవగాహన

**సూర్య భీమ్‌గల్**

స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా భీమ్‌గల్ పట్టణంలోని ఒకటో వార్డులో తడి చెత్త,పొడి చెత్తపై కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ వాహనాలకు తడి చెత్తను,పొడి చెత్తను వేరుగా ఇవ్వాలని తెలిపారు.తడి,పొడి చెత్త వల్ల కలిగే ప్రయోజనాలు వారికి వివరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్,వార్డ్ ఆఫీసర్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి మండలం లింగాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జ్యోతిరావు పూలే199 వ జయంతి వేడుకలనుకామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 4లోచిన్న పిల్లల సమక్షంలో ఫోన్ ద్వారా ఆయన చిత్రపటానికి పూలా మాల వేసి ఆయన సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వి ఉమారాణి,ఆయా లక్ష్మి ,అంగన్వాడీ పిల్లలు,తల్లులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యుత్ సరఫరా

**- ఎస్ఈ శ్రావణ్ కుమార్**

**సూర్య, లింగంపేట్**



సంగారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ఎస్ఈ శ్రావణ్ కుమార్ అన్నారు.శుక్రవారం సాయంత్రం లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి సబ్ స్టేషన్ పరిధిలో 6 కేయం 33/11 కేవి లైన్ నిరుపేదగా ఉండడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టామన్నారు.అందులో భాగంగానే బొల్లారం, భిక్కనూర్,పరుమల్ల, కన్నాపూర్,సబ్ స్టేషన్ల మధ్య సమస్యలు తలెత్తకుండా ఇంటర్ పెన్షన్ వచ్చినచో వేరే సబ్స్టేషన్లో నుండి విద్యుత్ తీసుకోవడానికి సానుకూలంగా ఉంటుందన్నారు.దీనికోసం పదిహేను విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. ఈయన వెంట డిఇ విజయ సారథి, ఏఈ హరీష్ రావు,విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చేయూత

**సూర్య బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన బండారి నర్సింలు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి ఇందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు వైద్య సంపత్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు ఆర్థిక సహాయంగా 6500 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సంపత్ మాట్లాడుతూ ఆపత్కాలంలో ప్రతి ఒక్కరూ నిరుపేదలకు అండగా ఉండాలని, తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని శివాయిపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రఘురాం, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిలీప్ రావు, సొసైటీ డైరెక్టర్లు రామ్ సింగ్, గురువారెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, రైతులు, గ్రామ సర్పంచులు, సీసీలు, విఓఏలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు. రైతుల నుంచి నాణ్యమైన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు.

## నేత్రపర్వంగా పెద్దమ్మ- పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

**సూర్య బిక్కనూర్**



మండల కేంద్రంలో ఉన్న పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను పట్టణంలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చాల మధ్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించారు. అంతకుముందు ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు బండి రాములు, జిల్లా ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు గజ్జల బిక్షపతి, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మాజీ సర్పంచ్ తునికి వేణు, ముదిరాజ్ సంఘ సభ్యులు ఉప్పరి సాయిలు, రవీందర్, పశువుల రమేష్ పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసిన పోలీసులు

**సూర్య రెంజల్**



మండల పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా నమోదైన ఉన్నవారికి కౌన్సిలింగ్ చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లతో జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మరియు బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సిఐ విజయబాబు ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ప్రవర్తన లో మార్పు కోసం రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండి రౌడీ షీటర్స్ ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో, ఎవరి ప్రోద్బలంతో, ఎవరైనా ఫోన్లలో చెప్పడం వలనగాని, నేరాలలో పాలుపంచుకోకూడదు.ఈ కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం ప్రకారం చర్య తీసుకొంటమని, ఎవరైతే నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు.ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్ల ను తీసేసే ప్రయత్నం చేస్తామని ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భీమ్‌గల్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు.సంఘ సంస్కర్తగా పూలే అందించిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొదిరే స్వామి,జె.జె నర్సయ్య, అనంతరావు,గోపాల్ నాయక్, రవి,నితిన్ ,శ్రీను,జేమ్స్,రహిమాన్, మీరాజ్,దేవిదాస్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.